మహిళ ఆత్మహత్య



నవతెలంగాణ-వెంకటాపురం

మండల పరిధి చిరుతపల్లి గ్రామానికి చెందిన సమ్మక్క (25) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై కొప్పుల తిరుపతి రావు తెలిపిన వివరాల ప్రకారం... సరస్వతి కుటుంబ కలహాల నేపథ్యంలో పురుగులమందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యంకోసం ఏటూరునాగారం తలిస్తుండగా మార్గమధ్యలో మృతి చిందింది. ఈమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.






అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1 హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

సోమవారం 20 ఫిబ్రవరి 2023



రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



నవతెలంగాణ-గణపురం

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసురకుంది. చెల్పూర్ శివారు పాపయపల్లెకు చెందిన తాటికంటి కుమార్, అతని భార్య లతను తీసుకొని ద్విచక్రవాహనంపై చెల్పూర్ కు వెళ్తున్నాడు. ఈ క్రమంలో అడ్డుగా పంది రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో భార్యాభర్తలిద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి వారిని వరంగల్ ఆస్పత్రికి తరలించారు.



ఈనెల 23న భూపాలపల్లికి కేటీఆర్

- విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే గండ్ర, జెడ్పీ చైర్‌పర్సన్ జ్యోతి

నవతెలంగాణ-గణపురం

ఈనెల 23న గణపురం మండలానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రానున్నారని, ఈ సందర్భంగా ఏర్పాటు చేసే సమావేశాన్ని విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ రాజ రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు పోలుసాని లక్ష్మీనరసింహారావ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వారు హాజరై మాట్లాడుతూ... ఈ నెల 23వ తేదీన భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించేందుకు హాజరవుతున్నారన్నారు. మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ప్రారంభిస్తాడని అనంతరం గాంధీనగర్ గ్రామంలోని డైట్ కాలేజీని ప్రారంభిస్తారన్నారు. అనంతరం బహిరంగ సభ ఉంటుందన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని సూచించారు. రానున్న ఎనిమిది నెలల్లో ఎమ్మెల్యే ఎన్నికలు జరిగే అవకాశం ఉందని ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధి కోసం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నారగాని దేవేందర్ గౌడ్, పొట్ల నగేష్, నడిపల్లి మధుసూదన్‌రావు, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రరెడ్డి, ఎంపీటీసీలు మోటపోతుల శివశంకర్‌గౌడ్, మంద అశోక్ రెడ్డి, నాయకులు మోతే కరుణాకర్ రెడ్డి, నారాయణ, గంగాధర్‌రావు, తాళ్లపల్లి భాస్కరరావు, ఉపసర్పంచ్ పొతర్ల అశోక్, మల్లికార్జున్, గాజర్ల చింటూ, కర్రు రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

ఇన్నర్‘రింగ్’లో నయా దందా..



- భూ నిర్వాసితుల నష్టపరిహారాన్ని సైతం వదలని వైనం
- రియల్టర్లు, రెవెన్యూ అధికారుల కుమ్మక్కు !

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రేటర్ వరంగల్ నగరంలో నిర్మించతలపెట్టిన ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణంలో నయా దందా కొనసాగుతోంది. రెవెన్యూ అధికారులు, రియల్టర్లతో కుమ్మక్కై భూ నిర్వాసితుల నష్టపరిహారాన్ని సైతం వదలని పరిస్థితి నెలకొంది. రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న వారి స్థానంలో సంబంధం లేని వారి పేర్లను నమోదు చేసి వారికే నష్టపరిహారం ఇప్పించడానికి దందా నడుపుతున్నారు. ఇందుకు తహసీల్దార్ కార్యాలయమే కీలక భూమిక పోషిండం గమనార్హం. మండల సర్వేయర్, గిర్దావర్లు మౌఖికంగా అసలు పట్టాదారులకు భూములు పోతున్నాయని చెబుతున్నా.. సర్వే నివేదిక మాత్రం ఇవ్వట్లేదు. తహసీల్దార్, ఆర్డీఓలకు తెలిసినా... తెలియనట్టు నటించడం విమర్శలకు తావిస్తోంది. భూములు లేకున్నా, బినామీలకు భూములున్నట్టు రెవెన్యూ అధికారులు రికార్డులు సృష్టించి 'కుడా' అధికారులకు తప్పుడు నివేదిక పంపినట్లు సమాచారం. ఈ నివేదికపై ఆమోదముద్ర పడితే భూములు లేనోళ్లకు నష్టపరిహారం చెల్లించే అవకాశాలున్నాయి. ఇప్పటికైనా ఈ నష్టపరిహారం కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపి రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని, మాకు న్యాయం చేయాలని భూ నిర్వాసితులు వరంగల్ కలెక్టర్ బి. గోపిని కోరుతున్నారు.

వరంగల్ జిల్లాలోని వరంగల్ మండల తహసీల్దార్ కార్యాలయం అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. భూ నష్టపరిహారం వ్యవహారంలో బినామీలకు భూములున్నట్లు సృష్టించి పెద్ద ఎత్తున డబ్బులు దండుకోవడానికి రంగం సిద్ధం చేశారు. వరంగల్ మండలంలోని ఎనుమాముల గ్రామ శివారులో ప్రతిపాదిత ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణ ప్రతిపాదిత స్థలాల్లో ఈ దందా సాగుతోంది. వరంగల్ మండలం రెడ్డిపాలెం గ్రామానికి చెందిన అల్లం అనిమిరెడ్డి కుమారులు అల్లం వెంకటేశ్వర్‌రెడ్డి, అల్లం పున్నారెడ్డిలకు ఎనుమాముల శివారులో 171/బిలో 7.19 ఎకరాలుంది. పట్టెదారు మెట్టు చిన్నకోటిరెడ్డి. 171/బి లో 7.19 ఎకరాల నుండి 6.19 ఎకరాలను అల్లం వెంకటప్పరెడ్డికి మెట్టు చిన్నకోటిరెడ్డి జీపిఏ చేశారు. 2001-02లో అడంగల్ పహాణిలో సర్వేనెంబర్ 171/బి పట్టెదారు మెట్టు చిన్నకోటిరెడ్డికి 7.19 ఎకరాల భూమి రికార్డు పరంగా ఉంది. అనుభవదారు కాలంలో మహేశ్వరం సాంబయ్య పేరు నమోదై వుంది. ఈయనకు మూడున్నర గుంటల భూమి వుంది. 2001-08, 2008-09లో అడంగల్ పహాణిలో పాత రికార్డు ప్రకారం ఈ భూమి ఉన్నట్లు చూపిస్తున్నారు.

రెవెన్యూ అధికారుల తప్పుడు నివేదిక

2021 డిసెంబర్ 8వ తేదీన వరంగల్ మండలం అదనపు గిర్దావర్ రామస్వామి, తహశీల్దార్ సత్యపాల్‌రెడ్డి, సర్వేయర్ సందీప్ కలిసి ఒక తప్పుడు నివేదికను రూపొందించారు. సర్వేనెంబర్ 171/బిలో పాత రికార్డుల ప్రకారం మూడున్నర గుంటల భూమికి అనుభవదారునిగా చూపిన అధికారులు తాజా నివేదికలో 6.19 ఎకరాలుగా చూపించడం గమనార్హం. ఈ తప్పుడు నివేదికను 'కుడా' అధికా రులకు పంపి వచ్చిన నష్టపరిహారంలో దర్జాగా దోపిడి చేయడానికి రంగం సిద్ధం చేసుకు న్నారు.

సంబంధం లేనోళ్లకు 171/ఎ, 171/బి భూములు..

ఎనుమాముల శివారులోని సర్వేనెంబర్ 171/ఎ, 171/బిలో సంబంధం లేనోళ్లకు భూములున్నట్లు రికార్డులు సృష్టించి నష్టపరిహారం కాజేయడానికి రియల్టర్లు, రెవెన్యూ అధికారులు 'రింగ్' అయ్యారు. దీంతో నకిలీ ధృవీకరణ పత్రాలను సృష్టించి దందాకు తెరతీశారు.

ఎన్నాళ్లో వేచిన ఉదయం..

1972లో ఇన్నర్ రింగ్ రోడ్డు ఏర్పాటుకు నాటి వరంగల్ మాస్టర్‌ప్లాన్‌లో రూపొందించినా, కార్యరూపం దాల్చలేదు. 2016లో ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి నోటిఫికేషన్ విడుదల చేశారు. దీంతో నాటి నుండి గుర్తించిన సర్వేనెంబర్‌లలో వున్న భూముల్లో క్రయ, విక్రయాలు జరుపకూడదు. కాని దీనికి భిన్నంగా 2022లో ఎనుమాముల శివారులో ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రతిపాదిత స్థలంలో భూములు లేనోళ్లకు కొత్తగా రికార్డుల్లో భూములున్నట్లు రికార్డు కావడం గమనార్హం. అసలు పట్టాదారుల భూమి రోడ్డు కింద పోవడం లేదని రెవెన్యూ సర్వేయర్, అధికారులు చెబుతున్నారు. సర్వే నివేదికను మాత్రం బహిర్గతం చేయడం లేదు. తాజాగా సృష్టించిన రికార్డుల్లో కొత్త కొత్త పేర్లపై భూములు, తప్పుడు హద్దులు నమోదు చేయడం సందేహాలకు తావిచ్చింది. ఏదేమైనా ఈ నయా భూ నష్టపరిహారం దందాపై సమగ్ర విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.



కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి సిద్దు

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈనెల 23న జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు బహిరంగ సభను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు కోరారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు గడ్డిగానిపల్లిలో కార్యకర్తలకు ప్రజలకు మహిళలకు బొట్టు పెట్టి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీ అంబేద్కర్ స్టేడియంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ బహిరంగ సభకు ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు అధ్యక్షుడు గోనె రవీందర్, ప్రధాన కార్యదర్శి రామయ్య , మాజీ కో ఆప్షన్ నెంబర్ కోటి, బీఆర్ఎస్ కార్యకర్తలు దుర్గం రాజు, జాడి కుమార్, సెగ్గం రాజసమ్మయ్య, దుర్గం రాజేష్, సెగ్గం లింగమూర్తి, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ చరిత్ర స్ఫూర్తిదాయకం

- పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



నవతెలంగాణ-తొర్రూరు

స్త్రీలను గౌరవించి, హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ చరిత్ర నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, యువత ధర్మరక్షణ కోసం పాటుపడాలని రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ అన్నారు. ఆది వారం ఛత్రపతి శివాజీ మహారాజ్ 393వ జయంతి సందర్భంగా తొర్రూరు పురవీధుల్లో హిందూ వాహిని ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనం తరం తొర్రూరు పార్టీ కార్యాలయంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి మంత్రి ఎర్రబెల్లి పూలమాలేస నివాళులు అర్పించి మాట్లాడారు. భారత దేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మొగల్ సామ్రాజ్యా న్ని ఎదిరించి మరాఠా వీరుడిగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ ఛత్రపతి శివాజీ అని అన్నారు. శివాజీ మహారాజ్ చరిత్ర నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. పిల్లలకు తల్లులు బాల్యం నుండే శివాజీ మహరాజ్ ఆశయాల ను బోధించాలని అన్నారు. వారి స్ఫూర్తితో చెడు వ్యసనాలకు యువత బానిసలుగా మారకుండా ధర్మ రక్షణ కొరకు పాటు పడాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటిచ్చిన అంజయ్య, జెడ్పీటీసీ, జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు రామసహాయం కష్ణ కిషోర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాదరావు, రాష్ట్ర రూరల్ డెవల ప్మెంట్ కార్పొరేషన్ సభ్యులు లింగాల వెంకట్ నారాయణగౌడ్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ పాలకుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జి పంజా కల్పన, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, రామిని శ్రీనివాస్, కౌన్సిలర్లు ఎన్నమనేని శ్రీనివాసరావు, గూగుల్లోతు శంకర్, తదితరులు పాల్గొన్నారు.



గిరిజనాభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి

కాజీపేట : దేశంలోనే ఎక్కడా లేనివిధంగా గిరిజనావద్ధికి సీఎం కేసీఆర్ కషి చేస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బంజారా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం నిట్ సమీపంలోని తారా గార్డెన్‌లో నిర్వహించారు. చీఫ్‌విప్, ఎమ్మెల్యే దాస్యం విజయభాస్కర్, మాజీ ఎంపీ సీతారాంనాయక్‌తో కలిసి మంత్రి హాజరై సేవాలాల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నూతన క్యాలెండర్, డైరీని ఆవిష్కరించి మంత్రి మాట్లాడారు. గిరిజనుల అభ్యున్నతికి అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నా యన్నారు. బంగారు తెలంగాణ దిశగా రాష్ట్రంను సీఎం కేసీఆర్ ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు.

ఐటీడీఏలో నేతకాని కులస్తులకు భాగస్వామ్యం కల్పించాలి : బెల్లంపల్లి ఎమ్మెల్యే చిన్నయ్య



నవతెలంగాణ-భూపాలపల్లి

గోదావరి పరివాహక ప్రాంతాల్లో వ్యవసాయం చేసుకొని నివసిస్తున్న నేతకాని మహర్ కులస్తులకు గిరిజనుల మాదిరిగానే పోడు పట్టాలు ఇవ్వాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య డిమాండ్ చేశారు. ఆదివారం గోదావరి పరివాహక ప్రాంతాల పర్యటనలో భాగంగా భూపాలపల్లి మున్సిపల్ పరిధి 1వవార్డు గడ్డిగానిపల్లిలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ వెంకటరాణిసిద్దు ఇంటి ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ ఖమ్మం జిల్లాలలో గోదావరి పరివాహక ప్రాంతాల్లో 14 లక్షల మంది నేతకానీలు ఉన్నారని, గిరిజనులతో పాటు పల్లెల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. వారికి సరైన గుర్తింపు లేక అభివద్ధిలో వెనుకబడి ఉన్నారని అన్నారు. గిరిజనులతో పాటు నేతకాని వాళ్లకు కూడా పట్టాలు ఇచ్చి రైతుబంధు, రైతు బీమా, సంక్షేమ పథకాలు అందజేయాలన్నారు. గుర్తింపు నోచుకోని నేతకాని బోడగుంటి వెంకటేష్ నేత, దుర్గం చిన్నయ్యను గుర్తించి రాజకీయ అవకాశాలు కల్పించినట్టు తెలిపారు. ఉట్నూర్ ఐటీడీఏ, ఏటూర్ నాగారం ఐటీడీఏలలో నేతకాని కులస్తులకు కూడా ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి కేసీఆర్‌తో చర్చించి నేతకాని అభివద్ధికి కషి చేస్తానని తెలిపారు. నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ ,భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి సిద్దు, స్థానిక నేతకాని సంఘం నాయకులు పొక్కురి చినరాజయ్య, బెడ్డల పోశయ్య పాల్గొన్నారు.

నేతకానిలను ఆదరించింది సీఎం కేసీఆర్ : చిన్నన్న

ఏటూరునాగారం ఐటీడీఏ : 70 ఏళ్ల చరిత్రలో నేతకాని కులస్తులను గుర్తించి ఆదరించింది కేవలం సీఎం కేసీఆర్ ప్రభుత్వమేనని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నన్న తెలిపారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో ఆదివారం నేతకానీ సంఘం రాష్ట్ర నాయకుడు దుర్గం రమణయ్య ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి నేతకానీ కులస్తులతో సమావేశమై ఆయన మాట్లాడారు. ఏజెన్సీలోని నేతకానీలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని, ఆదివాసీలకు కల్పించిన హక్కులు, చట్టాలు నేతకానీలకు కల్పించాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకునేందుకు ఒక్కతాటిపైకి రావాలన్నారు. మనకు ఉన్న హక్కులను కాపాడుకోవాలన్నారు. ఎస్సీల్లో 59 కులాలున్నాయని, వాటిలో నేతకాని కులస్తులు ఉన్న సంగతి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు మర్చిపోవద్దు అన్నారు. అనేక మంది పేద వారికి సరైన వసతి, ఇళ్లు, మెరుగైన వైద్యం, చదువు అందడం లేదన్నారు. ఐక్యంగా ఉద్యమించి మన సత్తాను చాటుదామన్నారు. ఈ ప్రభుత్వంలోనే నేతకానీలకు సరైన న్యాయం జరుగుతుందని ఆశా భావం వ్యక్తంచేశారు. రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్, జిల్లా అధ్యక్షుడు జాడి రాంబాబు, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కావిరి చిన్నికష్ణ, చిన్న రాజయ్య, దీకొండ నర్సింగరావు, కాంతారావు, లక్ష్మికాంత్, చంద్రబాబు, జాడి వెంకటేష్, మల్లేష్, చింతగూడెం సర్పంచ్ నారాయణ, దుర్గం రాజేష్ పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ఎమ్మెల్యే చల్లా ప్రారంభం

నవతెలంగాణ-దామెర

దామెర మండలం సీతారాం పురం గ్రామంలో రూ.40 లక్షలతో సీసీ రోడ్డు, మెటల్ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం పరకాల ఎమ్మెల్యే చల్లాధర్మారెడ్డి శంకు స్థాపన చేశారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి బీఆర్ఎస్ లక్ష్యం అన్నారు . బీఆర్ఎస్ ఆధ్వర్యంలోనే గ్రామాలు అభివృద్ధిలో ముందంజలో ఉన్నాయని అన్నారు. పల్లె ప్రగతితో గ్రామాల రూపురేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. గ్రామాలలో అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల్లో ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాగితాలు శంకర్, వైస్ ఎంపీపీ జాకీర్ అలీ,మండల ప్రధాన కార్యదర్శి ముదిగొండ కృష్ణమూర్తి, మండల దళిత బంధు చైర్మన్ గరిగే కష్ణమూర్తి, దాడి మల్లయ్య, సర్పంచ్ తూతూరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిరాధార ఆరోపణలు మానుకోవాలి

- మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజా ప్రస్థానం పాదయాత్ర సమయంలో షర్మిల నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలు, అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని రాష్ట్ర గిరిజన, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ హితవు పలికారు. ఆదివారం మహబూబాబాద్‌లో బొడ్రాయి వద్ద మంత్రి సత్యవతి బోనం సమర్పించారు. మహబూబాబాద్ జిల్లా పర్యటనలో ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, ఎంపీ కవితపై వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివద్ధి సాధిస్తున్నదని అన్నారు. ఇక్కడ ఇతర నాయకుల పాలన అవసరం లేదని అన్నారు. రాజన్న రాజ్యానికి వ్యతిరేకంగా తెలంగాణ ఉద్యమం జరిగిందని గుర్తుచేశారు. మళ్ళీ ఏ ముఖం పెట్టుకొని ఇక్కడికి వచ్చి విమర్శలు చేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్, తెలంగాణ ఉద్యమ కారులపై వ్యక్తిగత దూషణలు చేస్తే సహించేది లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అండదండలతో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి ఈ రోజు కోట్ల ఆస్తులకు యజమానులు అయ్యారన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ వల్లే అని గుర్తు చేశారు. అలాంటి రాజకీయ బిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీని తుంగలో తొక్కి ఆ పార్టీ ద్వారా సంపాదించుకున్న వేలకోట్లతో వేరే పార్టీ పెట్టి ఊరేగుతుంది మీరేనని విమర్శించారు. ఇప్పటికైనా పరిమితుల మేరకు పాదయాత్ర చేసుకోవాలని, అతిక్రమించి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ప్రజల నుంచి ప్రతిఘటన తప్పదనిహెచ్చరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుగులోత్ శ్రీరామ్‌నాయక్, పరకాల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ : ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఎల్కతుర్తి

పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ అని హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ అన్నారు. ఆదివారం చత్రపతి 393 వ జయంతి ఉత్సవాలు. ఆరెకుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కుడితాడి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కేంద్రంలో చత్రపతి శివాజీ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, శివాజీ పాఠ్యాంశం 116 దేశాల్లో విద్యార్థులకు బోధిస్తున్నారని కొనియాడారు. స్త్రీలను ఎలా గౌరవించాలో ఆయనను చూసి నేర్చుకోవాలని సూచించారు. ఆయన వెంట హనుమకొండ జెడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్, ఆరెకుల సంక్షేమ జిల్లా అధ్యక్షులు హింగే శివాజీ, ఉపాధ్యక్షులు సుక్కినే సుధాకర్‌రావు, హింగే భాస్కర్, హింగే రవీందర్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు బూర్గుల రామారావు, సర్పంచ్ నిరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎల్తూరి స్వామి, మహేందర్, వెంకటేష్‌యాదవ్, చింతలపల్లి సర్పంచ్ కుడితాడి అనిత రాజు, ఎంపీటీసీ బొంకూరి రజితరవీందర్, బాల్ పూర్ ఎంపీటీసీ యశోద రాజేశ్వరరావు, ఆరెకుల సంక్షేమ సంఘం నాయకులు రాజేశ్వరరావు, శ్రీనివాస్, నర్సింగరావు, రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

మహదేవపూర్ : మహాదేవపూర్ మండల కేంద్రంతో పాటు కాళేశ్వరం, అంబటిపల్లి గ్రామాలలో ఆదివారం సాయంత్రం చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో ర్యాలీ తీశారు. ఆయా గ్రామాల్లో భారీ ఎత్తున ప్రజాప్రతినిలో యువకులు పాల్గొని ఈ కార్యక్రమం విజంతంతం చేశారు.

పట్టణాలకు ధీటుగా గ్రామాల అభివృద్ధి

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి




నవతెలంగాణ-భూపాలపల్లి

బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా పట్టణాలకు ధీటుగా గ్రామాలు అభివద్ధి చెందుతున్నాయని, అటవీ గ్రామాలకు మహర్దశ వచ్చిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం భూపాలపల్లి మండలం అటవీగ్రామాలైన నాగారం, ఆజాంనగర్, నందిగామ దీక్షకుంట గ్రామాల్లో సుమారు రూ.1కోటి60లక్షలతో అంతర్గత రోడ్ల పనులకు శంకుస్థాపనలు చేశారు. దీక్షకుంట గ్రామంలో రైతు వేదికను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని పల్లెలను గ్రామపంచాయతీలుగా చేసి అభివద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. రైతుల సంఘటితం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు వేదికలను నిర్మించాలని సంకల్పించారని అన్నారు. రైతుల కోసం దేశంలో ఎక్కడాలేని విధంగా రైతుబంధు, రైతు బీమా,24 గంటల ఉచిత కరెంటు తదితర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాతనే ప్రాజెక్టులు, ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతని ఇస్తూ చెక్ డ్యామ్‌లు నిర్మించారన్నారు. గ్రామాల్లో అంతర్గత రోడ్లు, పలు అభివద్ధి కార్యక్రమాల కోసం నిధులు కేటాయించి అభివద్ధి చేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని అన్నారు. ఇప్పటి వరకే అటవీ గ్రామాల్లో అంతర్గత రోడ్లు, సీసీ రోడ్లను 90 శాతం పూర్తి చేశామని , మిగిలిన వాటిని కూడా త్వరలోనే ప్రారంభించి పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కల్లెపు శోభ రఘుపతిరావు, ఎంపీపీ మందల లావణ్య విద్యాసాగర్ రెడ్డి, మండల అధ్యక్షుడు, సర్పంచ్ పిన్‌రెడ్డి రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మండల రవీందర్ రెడ్డి, రాజేష్ నాయక్, బంటు అనూష రమేష్, సురేష్, శ్యామ్ , వెంకన్న ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాచారం మల్లన్న గుట్ట అబివృద్ధికి కృషి

- మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు




నవతెలంగాణ-మల్హర్‌రావు

40 సంవత్సరాల క్రితం నాచారం గుట్టలపై వెలసిన శ్రీమల్లిఖార్జున స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం మండలంలోని నాచారం గ్రామ పంచాయతీ పరిధి చిట్టడవులు, గుట్టలపై చెవురి కొమురయ్య ఆధ్వర్యంలో వెలసిన మల్లన్న స్వామిని ఆయన సందర్శించారు. ఆలయ కమిటీ ఎమ్మెల్యేకు ఒగ్గు కళాకారుల తో ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గతంలో మల్లన్న కు రహదారి, విద్యుత్, మెట్లు ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైతే మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధిని మరింత చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, జెడ్పీటీసీ ఐత కోమల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీలు ఇన్నపు రవి, దూలం షులోచన, ఆన్‌సాన్‌పల్లి సర్పంచ్ జగన్‌నాయక్, మాజీ సర్పంచ్ రాజైలు, సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప మొండయ్య, నాయకులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-ఎల్కతుర్తి


మండల కేంద్రానికి చెందిన కందుకూరి ప్రభాకర చారి(65) పురుగుల మందు తాగి ఆదివారం తెల్లవారుజామున ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికంగా వెల్డింగ్ వర్క్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతని భార్య రెండేళ్ల క్రితం మృతిచెందింది. వీరికి ఇద్దరు కూతుళ్ల ఉండగా వివాహాలు జరిగాయి. ఒంటరి జీవితం గడపలేక, అనారోగ్య కారణాలతో సూసైడ్ చేసుకున్నట్లు పోలీసులు చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాగా, ప్రభాకర్ నలబై ఏళ్లుగా ఎల్కతుర్తి లో టైర్ల పంక్చర్ షాప్, వెల్డింగ్ వర్క్ చేస్తూ అందరితో కలివిడిగా ఉండేవాడు. అతడి మృతితో ఎల్కతుర్తిలో వివిధ షాపుల యజమానులు షాపులు బంద్ చేసి సంతాపం తెలిపారు.



నవతెలంగాణ

2 జయశంకర్-భూపాలపల్లి, ములుగు, హనుమకొండ

సోమవారం 20 ఫిబ్రవరి 2023



హాత్ సే హాత్ జూడో యాత్ర సమావేశానికి తరలిరావాలి : కాంగ్రెస్ పార్టీ

నవతెలంగాణ - శాయంపేట

టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి భూపాలపల్లి నియోజకవర్గంలో చేపడుతున్న హాత్ సే హాత్ జోడోయాత్ర ఈనెల 22న జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, రైతులు, ప్రజలు ఈనెల 22న మొగుళ్ళపల్లిలో జరిగే సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

ఎమ్మెల్యే చల్లా పరామర్శ

నవతెలంగాణ-దామెర



దామెర మండలం దుర్గంపేట గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన బీఆర్ఎస్ నాయకులు మోతే సంతోష్, చిల్ల సంపత్ బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. అనంతరం మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నవాళులర్పించారు.



రెక్కల రామక్క జాతర పోస్టరావిష్కరణ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రాజుపేటలో ఆదివారం కొమరంవారి ఇలవేల్పు శ్రీ రెక్కల రామక్క జాతర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రజాసంఘాల జేఏసీ జిల్లా నాయకుడు కొమరం వంశీయుల నాయకులు కొమరం నర్సయ్య, కొమరం మాధవరావు పాల్గొని మాట్లాడారు. శ్రీరెక్కల రామక్క జాతర భద్రాద్రి కొత్త గూడెం జిల్లా ఆళ్లపల్లి గుండాల మండలం మర్కోడు గ్రామపంచాయతీ పెద్దూరు గ్రామంలో ఈ నెల 28 నుండి అత్యంత వైభవంగా నిర్వహించ నున్నట్లు తెలిపారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లోని కొమరం వంశీయులు జాతరకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమరం వంశీయులు ఎడం సంజీవ, మర్కోడు పెద్దూరు జాతర సన్నిధి నుండి వచ్చిన కొమరం రఘుపతి, కొమరం నరసింహారావు, కొమరం రామ్మూర్తి పాల్గొన్నారు.



శివాజీని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూర్

శివాజీని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని శివాజీ ఉత్సవ కమిటీ ఛైర్మన్, పాక్స్ ఛైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రము లోని పోచమ్మ సెంటర్ లో ఆదివారం ఉత్సవ కమిటీ అధ్వర్యంలో శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ శివాజీ పోరాట స్ఫూర్తి, పాలన దక్షత అందరికీ ఆదర్శం అన్నారు. ఉత్సవ సమితి ప్రతినిదులు బూర కిషోర్ కుమార్, తాల్లపెల్లి నర్సింహ స్వామి, బీజేపీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, కిసాన్ సెల్ కో ఆర్డినేటర్ వంగాల బుచ్చిరెడ్డి, ఆర్ఎస్ఎస్ మండల కర్యవాహ కందకట్ల విజయ్ కుమార్, ఉప్పునూతుల శంకర్, నాగబండి శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : మండలంలోన పోలిస్ స్టేషన్ శివారులోని శివాజీ విగ్రహం వద్ద ఆదివారం ఆరెకుల ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 393వ జయంతిని ఘనంగా నిర్వహించారు. శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలేసి నివాళులర్పించారు. జిల్లా నాయకులు మోర్తాల రాజేందర్ పాల్గొని మాట్లాడారు. హిందూ ధర్మ పరిరక్షకుడిగా చరిత్ర పుటల్లోకి ఛత్రపతి ఎక్కాడని అన్నారు. ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్, జిల్లా నాయకులు రంపిస రవీందర్, లాండే శంకర్రావు, మండల నాయకులు లాండే సాంబశివరావు, లింగారావు, ఇజ్జిగిరి సాంబయ్య, శ్రీనివాస్, లాడే రాజీరు లటిక రాజు, తండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : మండలంలోని హుస్సేన్‌పల్లి గ్రామంలో ఆదివారం ఛత్రపతి శివాజీ జయంతిని సర్పంచ్ గుండెకారి రజిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వసంతపూర్‌లో ఆరె సంక్షేమ సంఘం అధ్యక్షులు మోకిడే బాబురావు ఆధ్వర్యంలో నిర్వహించగా సర్పంచ్ ముక్కెర అనూష ప్రేమ్ సాగర్ పాల్గొని ఛత్రపతి చిత్రపటానికి పూలమాల వేసిన నివాళి అర్పించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ఆరె సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు దుర్నాల రాజు ఆధ్వర్యంలో శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి స్వీట్లు, పంపిణీ చేశారు. నాయకులు శివ, బాపూరావు, మల్లాజి, రమేష్, మొగిలి, రాకేష్, హరీష్, రవీందర్, శ్రీకాంత్, భుజంగరావు, మోహన్ రావు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రంలో శివాజీ మహారాజ్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ హాజరై ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. శివాజీ మహారాజ్ ధైర్య సాహసాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బీజేపి సీనియర్ నాయకులు మారపెల్లి రాంచంద్రా రెడ్డి, వరంగల్ పార్లమెంటు కన్వీనర్ తాళ్లపెల్లి కుమారస్వామి, డివిజన్ అధ్యక్షులు మేకల హరిశంకర్, ప్రధాన కార్యదర్శి మట్టేడ సుమన్, ఆలేటి సత్యప్రకాష్, కుంభార్కర్ సాయి కిరన్, తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ

నవతెలంగాణ-గణపురం

చెల్పూర్ గ్రామ 5వ వార్డు సభ్యులు అంజాద్ పాషా క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడాస్ఫూర్తిని చాటుకున్నారు. ఆదివారం క్రీడాకారులకు టీ షర్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెల్పూర్ గ్రామానికి చెందిన కబడ్డీ క్రీడాకారులు ఇతరులు స్ఫూర్తిగా నిలుస్తున్నారన్నారు. ఇదే స్ఫూర్తితో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన వంతు సహాయంగా క్రేజీ 11వ జట్టుకు జెర్సీ టీషర్టులు పంపిణీ చేసినట్లు తెలిపారు



ఛైర్మన్, పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-మహాదేవపూర్

శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్, పాలకవర్గ సభ్యులుగా నూతనంగా నియమితులైన లింగంపల్లి శ్రీనివాస్‌రావు, కాబోయే దేవస్థానం ఛైర్మన్, పాలకవర్గ సభ్యులు, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్-శైలజ దంపతులను, జిల్లా యువనాయకులు జక్కు రాకేష్‌ను ఆదివారం మంథని పట్టణంలోని రాజాగృహలో మండలానికి చెందిన పాలకవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ లింగంపల్లి శ్రీనివాస్ రావును, పాలకవర్గ సభ్యులను పుట్ట మధూకర్ శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. సిద్దాంతి భాను ప్రకాష్, కలికోట దేవేందర్, అడప సమ్మయ్య, రామ్‌రెడ్డి, కడప సమ్మయ్య కుంభం పద్మ, మహాముత్తారం మండలం నుంచి మెండే వెంకటస్వామి పాల్గొన్నారు.

ప్రభుత్వ విధానంతోనే పార్టీలో చేరికలు

- ఎమ్మెల్యే ఆరూరి రమేష్

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చూసే పార్టీలోకి బారీగా చేరికలు జరుగుతున్నాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్ పరిధి చిన్న గంటూరుపల్లి, పెగడపల్లి గ్రామాల నుండి కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన సుమారు 100మందిపైగా నాయకులు, యువకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా డివిజన్



ప్రెసిడెంట్ నరెడ్ల శ్రీధర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. దేశ ప్రజలు తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి వైపు చూస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బానోతు కల్పనాసింగులాల్, జంగ రమేష్, వెంకటేష్‌గౌడ్, రజనికుమార్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



డోలు, వాయిద్య పరికరాలు బహూకరణ

నవతెలంగాణ - నడికూడ

మండల కేంద్రంలో మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చొరవతో సర్పంచ్ ఊర రవీందర్ రావు మండల కేంద్రంలోని కళాకారులకు రూ.6వేల విలువైన డోలు, వాయిద్య పరికరాలను కళాకారులకు ఆదివారం అందజేశారు. మూలన పడుతున్న సంగీత కచేరి భజన పాటల కార్యక్రమాలను వెలికి తీసి, కళాకారులను ఉత్సాహపరుస్తూ, వారి వెన్నంటే ఉంటానని, వారికి సహాయ సహకారాలు అందిస్తానని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు పోషణపెల్లి చంద్రమౌళి, గోపగాని నారాయణ, దొంతుల సాంబయ్య, పోతుల సారయ్య, గోళ్ళ నారాయణ,వనపర్తి సాంబయ్య,దొంతుల సంపత్, దొంతుల పైడి, కామిద్రి కనకయ్య,నెవరుగొమ్ముల రవీందర్ రావు, అశోక్, విజయ్ పాల్గొన్నారు.

ఫారెస్ట్ అధికారులకు జాతీయ పక్షి నెమలి అందజేత

- మాజీ ఎంపీటీసీకి డీవైఆర్ఓ అభినందన

నవతెలంగాణ- శాయంపేట

మండలంలోని సూర్యనాయక్ తండ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రెడ్యానాయక్ ఆదివారం అతను సాగు చేస్తున్న పోడు భూములలోని పత్తి పంటలో అస్వస్థకు గురైన జాతీయ పక్షి నెమలిని గుర్తించాడు. నెమలిని పట్టుకొని స్థానిక సర్పంచ్ భూక్య రమేష్‌కు సమాచారం ఇవ్వగా, ఆయన ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రావుల మైసయ్య, బీట్ ఆఫీసర్ ఎం పోశాలు గ్రామానికి చేరుకొని సర్పంచ్ సమక్షంలో రెడ్యానాయక్ నుండి నెమలిని స్వాధీనం చేసుకున్నారు. నెమలికి చికిత్స చేసి హనుమకొండ జులాజికల్ పార్క్‌కు తరలించారు. జాతీయ పక్షిని కాపాడి అందించిన రెడ్యానాయక్‌ను ఫారెస్ట్ అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మైసయ్య మాట్లాడుతూ



వన్యప్రాణులకు ప్రాణహాని తలపెట్టకుండా రక్షించి తమకు అప్పగించి వాటి సంతతిని కాపాడాలని కోరారు. వేటగాళ్ల అడవి జంతువులను పట్టుకోవడానికి విషపు గుళికలు చల్లడం వల్ల అవి తిని అస్వస్థకు గురవుతాయన్నారు. అలాంటి వన్యప్రాణులు కనిపిస్తే తమకు సమాచారం అందించాలని అన్నారు. చికిత్స చేసి అడవికి, వన్య విజ్ఞాన కేంద్రానికి తరలిస్తామని తెలిపారు. వన్యప్రాణులకు ప్రాణ నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



ఘనంగా కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ- శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామంలోని రాజరాజేశ్వరాలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం అగ్నిగుండాల కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు అనుదీప్ శర్మ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. పరకాల ఏసీపీ జే శివరామయ్య, పరకాల సబ్ రిజిస్ట్రార్ సునిత, పరకాల రూరల్ సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ ఇమ్మడి వీరభద్రరావు, సర్పంచ్ అబ్బు ప్రకాశ్ రెడ్డి, ఎంపీటీసీలు వావిలాల వేణుగోపాల ప్రసాద్, మాచర్ల మంగమ్మ రవి, తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు అమ్మ అశోక్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

నందమూరి తారకరత్నకు నివాళులు : టీడీపీ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

టీడీపీ వరంగల్ పార్లమెంట్ రాష్ట్ర నాయకులు పశ్చిమ నియోజకవర్గం నాయకులు ఎండి రహీం ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండ పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద నందమూరి తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రహీం మాట్లాడుతూ నందమూరి తారకరత్న మృతి బాధాకరం అన్నారు. విషయం అతి చిన్న వయసులోనే తెలుగు రాష్ట్ర ప్రజల్లో చెరగని ముద్ర వేశారన్నారు. సినిమాల్లో తన నటన ద్వారా అనేక అవార్డులు అందుకున్నాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర



నాయకులు హనంకొండ సాంబయ్య, పార్లమెంట్ నాయకులు ముక్కిరాల జనార్ధన్‌రావు, తోట రమేష్, చీకటి రాజు, కొంగర ప్రభాకర్, కందుకూరి నరేష్, గొల్లపల్లి ఈశ్వర చారి, కటకం కుమార్ స్వామి,పిట్టల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కాటారం ట్రస్మా అధ్యక్షుడిగా కొట్టె శ్రీశైలం

నవ తెలంగాణ - భూపాలపల్లి డెస్క్

కాటారం ట్రస్మా ఏరియా కమిటీ అధ్యక్షునిగా కొట్టే శ్రీశైలంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం వివేకానంద పాఠశాలలో జరిగిన ఎన్నికల్లో కాటారం, మహదేవపూర్, మహముతారం, మల్హర్ పలిమెల మండల లోని ప్రైవేట్ పాఠశాలల (ట్రస్మా) అధ్యక్షుడిగా అధ్యక్షులుగా కొట్టె శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి రేగటి రాజబాబు (రుద్రారం), కోశాధికారిగా బి వెంకటేశ్వర్లు(విద్యానికేతన్ పాఠశాల), ఉపాధ్యక్షునిగా సుభాష్, కే రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు నాగుల రెడ్డి, ప్రధాన కార్యదర్శి శీల శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు.

ఆలయ నిర్మాణానికి రూ.1,11,116 విరాళం

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి గణపురం మండల లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.111116 ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నడిపెల్లి మధుసూదన్ రావు, పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, పొలుసాని లక్ష్మీ నరసింహా రావు, లారీ అసోసియేషన్ అధ్యక్షులు గండ్రత్ సురేందర్, సభ్యులు బొల్ల సతీష్, కొవ్వూరి



మహేందర్, దాసరి సంపత్,యాసం హరిప్రసాద్, లక్కం కుమార్,చెరుకు శివాజీ, అన్నం భాస్కర్ రావు, బొజ్జ రణదీప్, సముద్రాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా రామప్పలో ఏర్పాట్లు : బీజేపీ

నవతెలంగాణ - ములుగు

ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అధికారులు చేసిన ఏర్పాట్లు హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని బీజేపీ మండల అధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మహాశివరాత్రి పర్వదినం కావడంతో వేల మంది భక్తులు జాగరణ చేస్తూ రాత్రి వేళలో శివపార్వతుల కళ్యాణాన్ని వీక్షించేందుకు తరలివచ్చారన్నారు. వారిని కళ్యాణం జరిగిన ప్రాంగణానికి వెళ్లకుండా అడ్డుకున్న అధికారుల తీరు సరిగా లేదన్నారు. వచ్చిన వేలాది మంది సందర్శకులకు తగిన ఏర్పాట్లు చేయకపోవడంతో ఇబ్బందులు పడ్డారన్నారు. రద్దీ దృష్ట్యా మరిన్ని వసతులు కల్పించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. సమస్యలకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

శ్రీధర్‌బాబుకు మున్నూరుకాపు ఘన సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అసెంబ్లీలో మున్నూరు కాపు కులస్తుల గురించి మాట్లాడిన సందర్భంగా ఆదివారం మండలంలోని పివినగర్‌లో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న మున్నూరు కాపుల కోసం ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు నిధులు కేటాయించాలని, మున్నూరు కాపు విద్యార్థులకు హాస్టల్ ఇతర వసతుల సౌకర్యాలు కల్పించాలని, మున్నూరు కాపుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అసెంబ్లీలో మాట్లాడిన శ్రీధర్ బాబు ప్రత్యేక కృతజ్ఞ



తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం నాయకులు బడితేల రాజయ్య, ఇప్ప మొండయ్య, చిగురు సది, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

షర్మిలమ్మ అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

- వైయస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ - ములుగు

వైఎస్సార్‌టీపీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రామ సహాయం శ్రీనివాసరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో మూడు రోజుల వైఎస్ షర్మిలమ్మ పాదయాత్రలో భాగంగా బహిరంగ సభలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ భూకబ్జాలపై ప్రశ్నించిందన్నారు. దీనిని జీర్ణించుకోలేని బీఆర్ఎస్ షర్మిలమ్మ క్యాంపు పై రాళ్ల దాడి చేసి ఫ్లెక్సీలను చింపి వేయడం హేయమైందని అన్నారు. శంకర్‌నాయక్ దౌర్జన్యాలపై ప్రశ్నిం



చినందుకు షర్మిలమ్మను అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని బొంద పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మెట్టు సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఖాదర్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అన్న తిరుపతి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల ప్రవీణ్, మండల అధ్యక్షుడు కొండబోయిన దిలీప్, తదితరులు పాల్గొన్నారు.



సందర్శకులకు వైద్య శిబిరం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో మూడు రోజులుగా మహాశివరాత్రి సందర్భంగా సందర్శకులకు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆదివారం కూడా సేవలు కొనసాగించారు. కాళేశ్వరం ఘాటు వద్ద ప్రమాదంలో గాయలైన వారిక ప్రథమ చికిత్స, క్యూ లైన్‌లో స్పృహ తప్పి పడిపోయిన వారికి ప్రథమ చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

నవతెలంగాణ-మలహార్‌రావు

మండలం మల్లారంలో కోటమణి చరణ్ స్మార కార్థం నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్న మెంట్‌లో గెలుపొందిన విజేతలకు ఆదివారం బహుమతులు అందజేశారు. గాదంపల్లి జట్టు విజయం సాధించగా ప్రథమ బహుమతి రూ. 10వేలు, ద్వితీయ బహుమతిగా తాడిచెర్ల జట్టుకు రూ.5వేలు కోటమణి చరణ్ తండ్రి, స్పాన్సర్ కోట సమ్మయ్య, మాజీ జెడ్పీటీసీ గోనె శ్రీనివాసరావు, ఎంపీటీసీ ఆవిర్నేని ప్రకాష్ రావు, సుంకు రాము,కోట రవితో కలిసి ప్రైజ్‌మనీ, షీల్డులు అందజేశారు. ఆవిర్నేని జలపతిరావు, దిలిప్‌రావు, పురుషోత్తంరావు, ఆగరావు



రమేష్, లింగయ్య,టోర్నీ ఆర్గనైజర్స్ దేవేందర్,రాజేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

రావణ వాహనసేవ

నవతెలంగాణ - ఐనవోలు

మండలంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం రావణ వాహనసేవ కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు, ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్,ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, అయినవోలు మధుకర్ శర్మ, అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ,నరేష్ శర్మ, నందనం మధు శర్మ, వేద పారాయణదారులు గట్టు పురుషోత్తమ శర్మ విక్రాంత్ వినాయక జోషి, దేవాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభం ఏర్పాటు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో ఆదివారం మల్లన్న గుడి ముందు ధ్వజస్తంభం ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ రమేష్‌రెడ్డి, దేవాలయం నిర్వాహకులు సంతోషం తిరుపతిరెడ్డి, వేద పండితులు దిలీప్ శర్మ పాల్గొన్నారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

నవతెలంగాణ - భూపాలపల్లి డెస్క్

కాటారం మండల కేంద్రంలో బీఎస్పీ కాటారం మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో ఆదివారం ఛత్రపతి శివాజీ మహారాజు జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాలబేరి రాష్ట్ర కన్వీనర్ పీక కిరణ్, బీఎస్పి మహాముత్తారం మండల అధ్యక్షులు రామగిరి రాజు, నాయకులు సాగర్, అజేయ్, శివ, తదితరులు పాల్గొన్నారు.



స్నేహానికి మించిన బంధం మరొకటి లేదు

- మాజీ ఎంఈఓ పొన్నోజు శంకరయ్య

నవతెలంగాణ-హసన్‌పర్తి

సమాజంలో స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని మాజీ ఎంఈఓ పొన్నోజు శంకరయ్య అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1970-71 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి పూర్వ స్మృతులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. 52 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థులను కలుసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు ఇ.వెంకటేశ్వర్లు, ఇ నరసింహారెడ్డి, కె నరసింహారెడ్డి, సీహెచ్ రుద్రయ్య, మల్లయ్య, ఆరిఫ్, పూర్వ విద్యార్థులు శీలం వెంకటస్వామి, ఆదిరెడ్డి, సత్యనారాయణ, నేదునూరి శేఖరయ్య, కేదారి, ఖాజా మొయినుద్దీన్, పొలాస నాగభూషణం, వెలగందుల మల్లికార్జునలింగంతోపాటు 40మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ధరణి పోర్టల్ తో రైతులకు కష్టాలు : బీజేపీ

నవతెలంగాణ- శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ ప్రవేశపెట్టి దేశానికి అన్నం పెట్టే రైతాంగానికి తీరని కష్టాలను తెచ్చిపెట్టిందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి విమర్శించారు. మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ గంగుల రమణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కార్నర్ సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని, ఎన్నికలలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో ప్రజలే అధికార పార్టీకి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. అనంతరం ఛత్రపతి శివాజీ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, బీజేవైఎం జిల్లా మాజీ అధ్యక్షులు తాటికొండ రవికిరణ్, మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్ రెడ్డి, నాయకులు శివ, సాగర్, తదితరులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చిట్యాల

మండల పరిధికి చెందిన పుల్ల నరేష్ ఇటీవల మృతిచెందాడు.ఆదివారం బాధిత కుటుంబానికి మృతుడి తోటి మిత్రులు 2002 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన వారందరు కలిసి రూ.20,500 ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మిత్రులు కట్కూరి నరేందర్ మేడిపల్లి శ్రీనివాస్, లాండే శివ కుమారస్వామి, రవీందర్, ప్రసాద్, సతీష్, పులి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అమీర్ కుటుంబాన్ని ఆదుకుంటాం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలంలోని కేసముద్రం విలేజ్ దుబాయ్ అమీర్ కుటుంబానికి 8వ వార్డు సభ్యులు మేకల సురేష్ యాదవ్ ఒక క్వింటాలు బియ్యాన్ని అందజేశారు. భవిష్యత్‌లో వారి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారబోయిన రమేష్, యూత్ నాయకులు సునీల్ యాదవ్, రాంబాబు, వేములు సతీష్, కుమార్, మహేందర్, పాషా, తదితరులు పాల్గొన్నారు.







ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన, సీనియర్ విలేఖరి ఆవుల యుగేందర్ తండ్రి ఆవుల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మీ దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు మాదారం సత్యనారాయణరావు, ఇంటికన్నె గ్రామ సర్పంచ్ గణపారపు సరిత రమేష్, కేసముంద్రం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్, ఉప్పరపల్లి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మంచాల యాకరాజ్యం, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



పంగిడి మల్లన్న కళ్యాణం

నవతెలంగాణ-తరిగొప్పుల

శివరాత్రి పండగ పురస్కరించుకొని మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామ శివారులోని పంగిడి మల్లన్న కళ్యాణం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కళ్యాణాన్ని పురస్కరించుకొని జనం పోటెత్తారు. కళ్యాణ అనంతరం పెద్దపట్నం, అగ్నిగుండాల కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం ముందు వేసిన పంచవర్ణాల పెద్ద పట్నంని భక్తులు దాటుకుంటూ అగ్నిగుండ ప్రవేశం చేశారు. మేడలమ్మ, కేతమ్మ సమేత మల్లికార్జునుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కళ్యాణానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ అర్జుల రమ-సంపత్ రెడ్డి పాల్గొనిస్వామివారికి వెండి నామాలను సమర్పించారు. భక్తులు పసుపును ఒకరిపై ఒకరు చల్లుకొని బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఒగ్గు పూజారులు బెల్లం పరమేశ్వర్, నర్సింలు, మల్లికార్జున స్వామిని స్తుతిస్తూ కళ్యాణం జరిపించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు కాటం మల్లేష్, కుల పెద్దలు మేకల రాజు, గట్టయ్య, శ్రీశైలం, కాసాని గాలయ్య, బుచ్చయ్య, కనకయ్య రాజు ,మొగిలి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్ : మనోహర్ రెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట



సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నాడని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి అన్నారు. మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో ఆదివారం ప్రజాగోస-బీజెపి భరోసాలో భాగంగా ముఖ్య అతిదిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాల పేరుతో సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నాడని మనోహర్ రెడ్డి అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచంలో ఐదవ ఆర్థిక శక్తిగా ఎదిగి ప్రపంచానికి నాయకత్వం వహిస్తున్న తరుణంలో మరొకవైపు తెలంగాణలోని ప్రజలందరినీ మద్యానికి బానిస చేసి, మద్యం ద్వారా వచ్చిన నిధులతో సంక్షేమ పథకాలు అని పేర్లు పెట్టి తెలంగాణ ప్రజల ప్రాణాలు తీస్తూ ఓట్ల కోసం సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన కేసీఆర్ తెలంగాణలో విద్యా, వైద్య వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నాడని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన రెండు లక్షల ఇళ్లను తెలంగాణ ప్రజలకు ఇవ్వకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేర్లతో మోసం చేసిన కెసిఆర్ తెలంగాణ పేద ప్రజల కోసం ఆయుష్మాన్ భారత్ 5 లక్షల రూపాయల ఉచిత ఆరోగ్య కార్డును దేశంలోని పేద ప్రజలందరికీ నరేంద్ర మోడీ ప్రభుత్వం అందిస్తే తెలంగాణలో అమలు చేయకుండా పేద ప్రజల ఉసురు తీసు కుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అఫ్జల్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాంసాని బాలకృష్ణా రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, మండల అధ్యక్షుడు బంగారు మహేష్, మండల ప్రధాన కార్యదర్శి గద్ద రాజు,దబ్బగుంటపల్లి సర్పంచ్ కర్ణాకర్ రెడ్డి, కొడవటూర్ ఎంపీటీసీ శైలజ రమేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఉమ్మెంతల మల్లారెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు నీలం సిద్దులు,బూత్ అధ్యక్షుడు మ్యాకల రమేష్,శశిధర్ రెడ్డి, మహేందర్ రెడ్డి,క్రాంతి,గ్రామ ప్రజలు, కార్యకర్తలు,యువకులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యానికి పునాదులు వేసిన శివాజీ

కార్పొరేటర్ గద్దె బాబు

నవతెలంగాణ-కాశిబుగ్గ



కుల మతాలకు అతీతంగా పరిపాలిస్తూ మూడు శతాబ్దాల క్రితమే బహుజన రాజ్యానికి పునాదులు వేసిన ఘనత చత్రపతి శివాజీకే దక్కుతుందని 17వ డివిజన్ కార్పొరేటర్ గద్దె బాబు అన్నారు. గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ పరిధిలోని స్తంభంపల్లిలో ఆదివారం జరిగిన చత్రపతి శివాజీ 393వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగాకా ర్పొరేటర్ గద్దె బాబుతో పాటు డివిజన్ అధ్యక్షుడు కత్తెరపల్లి దామోదర్, ఆరె కుల సంఘం గౌరవ అధ్యక్షుడు బెంబేరి బాబురావులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన కులంలో పుట్టిన శివాజీ పరాయి పాలన నుండి దేశాన్ని విముక్తి చేయడానికి చిన్న వయసులోనే అనేక యుద్ధాలు చేసి విజయాలు సాధించారని అన్నారు. నేటి యువత శివాజీని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పీఎసీఎస్ వైస్ చైర్మన్ సోల్తి భూమాత వీరస్వామి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శంకర్ రావు, నాయకులు పరికెల గోపాలరావు, రామారావు, రవి, మల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌నగర్‌లో...

వరంగల్ వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎన్టీఆర్ నగర్‌లో ఆదివారం యూత్ నాయకుడు పిట్ట సుధీర్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ 393వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు శివాజీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పిట్ట నగేష్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు ఈర్ల రాజేందర్, బీజెపీ నాయకులు పిట్ట సరస్వతి, కాశెట్టి చందు పటేల్, బీఆర్ఎస్ నాయకులు ఆర్మూర్ కుమార్, ల్యాగల బిక్షపతి, పల్లెపాటి రమేష్ రెడ్డి, కోటరాజు, జమలపూరి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులు, పరీక్ష కిట్ల పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

14వ డివిజన్ పరిధి రెడ్డిపాలెంలోని ఆశ నిలయంలో ఆదివారం 46మంది అనాథ, వికలాంగ బాల బాలికలకు చేయూత కార్యక్రమం ద్వారా నావికాదళ ఉద్యోగి నాగోతు పవన్ కుమార్ నిత్యవసర సరుకులు, పరీక్ష కిట్లు అందజేశారు. ఈసందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ తాను నావికాదళంలో విధులు నిర్వహిస్తూనే తన తల్లిదండ్రుల (రాజు-తేరేజమ్మ) జ్ఞాపకార్థం సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులందరూ చదువుపై దృష్టి సాధించి జీవిత లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారు. అనంతరం ఆశ్రమంలోని విద్యార్థులకు అన్నదానం చేశారు. కాగా చేయూత కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సహాయం చేసిన పవన్ కుమార్‌కు ఆశ్రమ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా స్వచ్ఛంద సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు వాసుదేవరెడ్డి, ఉషా భాస్కర్, సభ్యులు అనిల్, శరత్, బాలవినయ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



అపూర్వ ఘట్టం... అగ్నిగుండ ప్రవేశం...

సిద్దుల గుట్టలో ముగిసిన బ్రహ్మోత్సవాలు - కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్, కార్యనిర్వహణ అధికారి

నవతెలంగాణ-బచ్చన్నపేట

హరిహర మహాదేవ శంభో శివ శంకర కోరిన కోరికలు ఇచ్చే కొడవ టూర్ సిద్దేశ్వరా... ఆపద మొక్కులవాడా ఆది దేవుడా... శరణు శరణు అంటూ దిక్కులు పిక్కటిల్లేలా వేలాది మంది భక్తులు శరణు ఘోష చేశారు. శనివారం రాత్రి శివపార్వతుల కళ్యాణం నిర్వహించగా అనంతరం సామూహిక రుద్రాభిషేకాలు అర్ధరాత్రి వరకు కొనసాగాయి.అనంతరం వీరభద్రుని బియ్యం సుంకు, భద్రకాళికి ప్రత్యేక పూజలు నిర్వహించి అగ్నిగుండ ప్రజ్వలన గావించారు. కణకణమండే నిప్పు కనికలను పేర్చి ఆదివారం తెల్లవారుజామున అష్టదిక్పాల పూజలు,బలిహరణం అగ్ని పూజ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ప్రధాన పూజారి ఓం నమశివాయతో పాటు అర్చకులు నిప్పు కనికలపై నడవగా పలువురు భక్తులు వారిని అనుసరించారు. అనంతరం ఆలయ అధికారులు ప్రజా ప్రతినిధులు అర్చకుల నిర్వహించిన గెలుపు ఆశీర్వాద కార్యక్రమాలతో నాలుగు రోజులుగా బ్రహ్మోత్సవాలకు తెరపడినట్లు అయింది.



కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్, ఆలయ ఈవో

నాలుగు రోజులుగా కొనసాగిన బ్రహ్మోత్సవాలను ఈ సంవత్సరం అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు ఎటువంటి అసంఘటిత సంఘటనలు చోటు చేసుకోకుండా చూసిన పోలీసు అధికారులకు, ఎన్‌సీసీ బృందంకు, నాలుగు రోజులుగా విద్యుత్‌కు అంతరాయం కలగకుండా చూసిన అధికారులకు, వైద్య బృందానికి, రెవిన్యూ అధికారులకు, కళ్యాణానికి సహకరిస్తున్న దాతలకు, ఈ ఆలయానికి కళ్యాణ షెడ్డు వేయించిన కరీంనగర్ జిల్లా దేశరాజ్ పల్లికి చెందిన విష్ణు దాసు సదాశివరావు ఈ సంవత్సరం 10 లక్షల రూపాయలు విరాళం ఇచ్చారని తెలిపారు. దీనికి



వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర నలుమూలల తెలియజేసేలా కథనాలు రాసి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనేటట్లు చేసిన పాత్రికేయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అలాగే స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎమ్మెల్సీ పోచారం శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖాధిపతులకు, అధికారులకు, అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేసిన భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి చిందం వంశీ, అధికారులు చల్ల రాజేందర్ రెడ్డి, భాను ప్రసాద్, లక్ష్మీ కాంత్ రెడ్డి, మధు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా పార్టీలో చేరిక



నవతెలంగాణ-బయ్యారం

సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపెల్లి రవి, మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం ఆధ్వర్యంలో శ్రీనుకు ఎర్ర కండువా కప్పి సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కస్తాల శ్రీను మాట్లాడుతూ తాను అనేక సంవత్సరాల నుండి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ అనేక ఉద్యమాల్లో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ క్రమంలో సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా నిర్వహిస్తున్న ప్రజా ఉద్య మాలకు సిద్ధాంతాలకు ఆకర్షితుడునై ఆదివారం సిపి ఐ (ఎంఎల్) ప్రజా పంథా పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా సహాయ కారదర్శి కొత్తపల్లి రవి మాట్లాడుతూ శ్రీను పార్టీలో చేరటం ఒక శుభ పరిణామన్నారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా చేస్తున్న ప్రజా పోరాటాలలో వర్గ పోరాటాలలో సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలన్నారు. నేటి నుండి శ్రీను సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ సభ్యుడుగా కొనసాగుతారని అన్నారు. విప్లవకారుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంభిస్తున్న నిర్బంధ వైఖరికి వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజా ఉద్యమాలలో సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా అగ్రభాగాన ఉండి పోరాడుతుందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం పోడు భూములకు పట్టాలిస్తానని చెప్పి నేటి వరకు అమలు చేయలేదన్నారు.ఎన్నికల వాగ్దానాలలో నిరుద్యోగ భృతి కల్పిస్తానని చెప్పి ఈ రోజు వరకు అమలు చేయలేదని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని, అందరికీ పెన్షన్స్ అందలేదని, ఈ అన్నింటి సాధన కోసం సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా పార్టీ అలుపెరగని ఉద్యమాలు నిర్వహిస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా రాజకీయాలను ప్రజల్లోకి తీసుకుపోయి ప్రజా ఉద్యమాలను బలోపేతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం, పార్టీ టౌన్ కమిటీనాయకులు ముత్యాల భద్రయ్య,బత్తుల ధనుంజయ, గుర్రం పూర్ణ, ఎస్‌కే జానీ, శ్రీను, ప్రభాకర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ వర్కర్స్ పాదయాత్రను జయప్రదం చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ-బయ్యారం

గ్రామ పంచాయితీ కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, ప్రమాద భీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న కురవి నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు జరిగే జీపీ వర్కర్స్ జిల్లా పాదయాత్రను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయితీ యూనియన్ (సిఐటియు) మండల కమిటీ సమావేశం యస్.కే.లతీఫ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని రకాల ఉద్యోగులకు, ఇతర కార్మికులకు పిఆర్సి ప్రకారం వేతనాలు పంచాయితీ కార్మికులకు పిఆర్‌సి అమలు చేయలేదని విమర్శించారు.గ్రామపంచాయితీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబానికి 5 లక్షల ఇన్సూ



రెన్స్ అందించాలని, జిఓ నెంబర్ 51 సవరించి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి కేటగిరీల వారిగానే పనులు చేయించాలని, జిఓ 60 ప్రకారం పారిశుద్య కార్మికులకు 15,600 వేతనం చెల్లించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు అమలు చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం సిఐటియు ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పాలకుర్తిలో ప్రారంభమైన రాష్ట్ర పాదయాత్రలో భాగంగా జిల్లా పాదయాత్ర సోమవారం కురవి నుండి ప్రారంభిస్తున్నామని, జిల్లాలోని గ్రామ పంచాయితీ కార్మికులు అందరూ కురవికి తరలి రావాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయితీ పాదయాత్రలో జిల్లా సిఐటియు శ్రేణులు ప్రత్యక్షంగా భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, ఆదిశేషులు, వెంకన్న, స్వామి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : ఈనెల 20న కురవి మండలం నుండి మహబూబాబాద్ జిల్లా కేంద్రం వరకు జరిగే జీపీ కార్మికుల పాదయాత్రకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యునియన్ నెల్లికుదురు మండల కన్వీనర్ బొల్లం ఎల్లయ్య అన్నారు. ఈకార్యక్రమంలో మండల కోకన్వీనర్ నరసయ్య రవి, ఉప్పలయ్య, రాము, యాకన్న, ముత్తయ్య, యాదగిరి, మాన్సింగు, శ్రీను, బాబు, రమేష్ పాల్గొన్నారు.

సేవాలాల్ స్ఫూర్తితో గిరిజనుల సంక్షేమానికి కృషి

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూరు

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు.ఆదివారం డివిజన్ కేంద్రంలోని గిరిజన సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు ధారావత్ జై సింగ్ నాయక్ ఆధ్వర్యంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో సద్గురు సేవాలాల్ దేవాలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు, గిరిజన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులతో రాష్ట్ర మంత్రి దయాకర్ రావు సమావేశమయ్యారు. ఈనెల 26న పాలకుర్తి మండలకేంద్రంలో చేపట్టనున్న సేవాలాల్, మేరా మా యాడి దేవాలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంపై మంత్రి ఆలయ కమిటీ ప్రతినిధులు గిరిజన నాయకులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్ని మతాలకు సమాన ప్రాధాన్యం కల్పిస్తూ ప్రతి పండుగను వైభవంగా నిర్వహిస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్‌కు సంత్ సేవాలాల్ బోధనలు తెలుసు... అందుకే ఆ మహనీయుడి జయంతిని ప్రభుత్వపరంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాలకు రూ. కోటి కేటాయించినట్లు తెలిపారు. సంత్‌సేవాలాల్ జయంతి పురస్కరించుకొని రాష్ట్రంలోనే మొట్టమొదటగా పాలకుర్తి నియోజకర్గంలో ఈ నెల 26న రూ.2కోట్ల నిధులతో ఎకరం స్థలంలో



సేవాలాల్ మహరాజ్ ఆలయం, భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని గిరిజన ప్రజలంతా పెద్దఎత్తున సంప్రదాయ పద్ధతిలో హాజరుకావాలని పిలుపు నిచ్చారు. ఆలయ నిర్మాణం కోసం మహారాష్ట్ర నుంచి సేవాలాల్ ఆరాధ్య పండితులను ఆహ్వానించినట్లు తెలిపారు. సేవాలాల్ చరిత్రను గిరిజనులు పూర్తి స్థాయిలో తెలుసుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ బంజరాల అభివృద్ధి కోసం 3,146 తండాలను పంచాయతీలుగా గుర్తించి గిరిజనుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన గొప్ప నేత అని అన్నారు. గిరిజనుల జనాభా ప్రకారంగా రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేశారని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ హరి ప్రసాదరావు, ఆర్బిఎస్ జిల్లా కమిటీ సభ్యుడు కిషోర్ రెడ్డి, సేవాలాల్ ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ రవి రాథోడ్, జీసిసి మాజీ చైర్మన్ ధరావత్ గాంధీ నాయక్, సేవాలాల్ ఉద్యోగ సంఘం నియోజకవర్గం అధ్యక్షుడు ధరావత్ కిషన్ నాయక్,గిరిజన నాయకులు రాంసింగ్ నాయక్,రవీందర్ నాయక్, యాకమ్మ కిషన్ నాయక్, కాలు నాయక్,సోమ్లా నాయక్, సురేష్ నాయక్, స్వామి నాయక్, గణేష్ నాయక్,రాజేందర్, రమేష్ నాయక్, సరస్వతి, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక వేత్త సంత్ సేవాలాల్

రాయపర్తి : బంజార, లంబాడాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ దేశం గర్వించ దగ్గ గొప్ప ఆధ్యాత్మిక వేత్త, ప్రజా సేవకుడని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 26వ తేదీన సంత్ సేవాలాల్ మహారాజ్ మందిర స్థాపనకు మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సేవకులు సంత్ సేవాలాల్ మహారాజ్ లిపిలేని బంజారాల భాషను ఒక పద్దతిగా మార్చిన మహానుభావుడు అని కొనియాడారు. ఈ సమావేశంలో గిరిజన కార్పొరేషన్ మాజీ చైర్మన్ గాంధీ నాయక్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహా నాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, రైతు బంధు మండల అధ్యక్షుడు సురేందర్ రావు, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు జాజు నాయక్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, జగన్, వెంకన్న నాయక్, వసుందర్ నాయక్, కిషన్ నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్లోరిన్ గ్యాస్ లీకేజీ పై సమగ్ర విచారణ చేయాలి

కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసిన వార్డ్ కౌన్సిలర్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఈనెల 16న జనగామ పట్టణంలోని 6వ వార్డులో జరిగిన క్లోరిన్ గ్యాస్ లీకేజీ ఘటనపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేయాలని ఆ వార్డు కౌన్సిలర్, మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి మల్లారెడ్డి కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యకు రెండు రోజుల క్రితం ఇచ్చిన వినతి పత్రంలో డిమాండ్ చేశారు. దాదాపు 15 సంవత్సరాల క్రితం భూమిలో పాతి పెట్టబడి ఉన్న క్లోరిన్ సిలిండర్‌కు జెసీబీతో పనులు చేస్తుండగా దాని బకెట్ తగిలి రంధ్రం పడడంతో లీకేజీ ఏర్పడిందని, లీకేజీని సకాలంలో గుర్తించిన మున్సిపల్ వాటర్ వర్క్స్ సిబ్బంది వల్ల పెను ప్రమాదం తప్పిందని పేర్కొన్నారు. అలాగే గ్యాస్ లీకేజీ వల్ల ఆసుపత్రికి చేరుకున్న బాధితులకు సకాలంలో వైద్య సేవలు అందించిన జిల్లా ఆసుపత్రి వైద్యులను, సిబ్బందిని ఆమె అభినందించారు. తాగు నీటిని శుద్ధి చేసేందుకు ఉపయోగించే క్లోరిన్ సిలిండర్ సంవత్సరాల తరబడి అక్కడే ఉండడం సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అని ఆరోపించారు. కొన్ని సంవత్సరాలుగా పట్టణ ప్రజలకు చీటకోడూర్ రిజర్వాయర్ నుండి సరఫరా అయ్యే తాగు నీటిని అక్కడే క్లోరినేషన్ చేస్తారని, అటువంటప్పుడు 15 సంవత్సరాల నుండి సిలిండర్ ఇక్కడ ఉండడని ఏమిటని ప్రశ్నించారు. జనగామ పట్టణ ప్రజలకు సరఫరా అవుతున్న తాగినీటి శుద్ధి కోసం ఎంత బ్లీచింగ్ పౌడర్‌ను, ఎంత క్లోరిన్‌ను కొనుగోలు చేస్తున్నారు..? వాటిని ల్యాబ్ పర్యవేక్షణలో వినియోగిస్తున్నారా..? అనే విశాలపై విచారణ చేయాలని కోరారు. నీటిని శుద్ధి చేసేందుకు కొనుగోలు చేసిన నిలువలను ఎక్కడ దాస్తున్నారు..? రిజర్వాయర్ వద్ద ల్యాబ్ ఉందా..? ఉంటే అందులో అవసరమైన పరికరాలు ఏ మేరకున్నాయి..? నీటి శుద్ధి ఎలా జరుగుతుంది..? మున్సిపాలిటీ సరఫరా చేస్తున్న నీటిని ఎంత శాతం మంది పట్టణ ప్రజలు తాగుతున్నారు..? ఎక్కువ శాతం మంది ప్రజలు ఎందుకు తాగడం లేదు..? అనే అంశాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

మున్సిపల్ పద్దుల పై ఆడిట్ ఏమైంది..

అలాగే మూడు సంవత్సరాల నుండి మున్సిపల్ పద్దులకు సంబంధించి లెక్కలను ఇప్పటివరకు ఆడిట్ చేయలేదని, కొన్ని ఎం.బి. పుస్తకాలు కూడా కనిపించడం లేదని ప్రచారం జరుగుతుందని ఫిర్యాదు చేశారు. మున్సిపాలిటీ చైర్ పర్సన్ పై సొంత పార్టీ కౌన్సిలర్లు అవిశ్వాసం ప్రకటించిన నెల రోజులు కావస్తున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని కలెక్టర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. పట్టణంలోని రంగప్ప చెరువును సిద్దిపేటలోని కోమటి చెరువుగా తీర్చిదిద్దాలని, చిటకోడు రిజర్వాయర్ కట్టకు ఇరువైపులా పెరిగిన ముళ్ళ చెట్లను తొలగించి, ఫ్లైడ్ లైట్లు ఏర్పాటు చేసి కూర్చోవడానికి బెంచ్ లను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు.

మానుకోట రాళ్లను మరిచిన షర్మిల ఖబర్దార్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మానుకోట గడ్డ బానోత్ శంకర్ నాయక్ అన్న అడ్డా... ఆవాకులు చవాకులు పేలినవో ఖబర్దార్ వైయస్ షర్మిల అని కేసముద్రం మండల బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. ఆదివారం కేసముద్రం మండల బీఆర్ఎస్ మండల కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ నజీర్ అహ్మద్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, ఓలం చంద్రమోహన్, జిల్లా ప్రాదేశిక సభ్యులు రావుల శ్రీనాథ్ రెడ్డి మాట్లాడారు. మానుకోట రాళ్లు తెలంగాణ రాష్ట్ర సాధనకే దిశానిర్దేశం చేశాయని, చేసిన ఆరోపణలకు సిద్ధమైతే మానుకోట గడ్డ మీద బహిరంగ చర్చకు రావాలని, షర్మిల బేషరతుగా క్షమాపణ చెప్పకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తెలంగాణకు న్యాయం చేయాలన్న కోరిక ఉంటే కృష్ణా జలాల అన్యాయం పై మీ అన్న తో మాట్లాడు... అన్నకు ఆంధ్రా కావాలి... చెల్లెకు తెలంగాణ కావాలా... ఇక నువ్వే రావాలా మా తెలంగాణ ప్రజలకు న్యాయం చేయడానికి... ఇన్ని ఏండ్లు మమ్మల్ని బానిసలుగా చూసి మీ ఆంధ్ర వాళ్ళు పాలించిందిసరిపోలేదనని కొత్త ఎత్తుగడతో వస్తున్నవా...ఇంకోసారి మానుకోట అడ్డాపై ఎలాంటి ప్రకటన చేసిన అసత్య ఆరోపణలు చేసిన బెతోల్ గ్రామం దగ్గర పరిస్థితి భవిష్యత్తులో ఉంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్ టౌన్ పార్టీ అధ్యక్షులు వీరు నాయక్, తోకల నాగిరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు పందుల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ వెంచర్లపై అధికారులు దృష్టి సారించాలి

నవతెలంగాణ-గార్ల



మండల కేంద్రంలో పుట్టగొడుగులా పుట్టుకోస్తున్న అక్రమ రియల్ ఎస్టేట్ దందాపై సంబంధిత అధికారులు దృష్టి సారించి అక్రమ వెంచర్‌లను అరికట్టాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు వాంకుడోత్ మంగీలాల్ నాయక్,మండల అధ్యక్షుడు గంగావత్ అశోక్ నాయక్‌లు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని చిన్న కిష్టాపురం గ్రామంలో ఆదివారం జరిగిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. పూర్తి ఎజెన్సీగా ఉన్న మండల కేంద్రంలో గిరిజనేతరులు పట్టాదార్ పాస్ పుస్తకాలు చేయించుకుని అట్టి వ్యవసాయ భూమిని రియల్‌ఎస్టేట్ దందాగా మారుస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం అన్నారు.మండల కేంద్రంలో పూర్తిగా పిసా చట్టం కలిగిన ఈ ప్రాంతంలో అక్రమ వెంచర్లు చేసి గిరిజనులను ఆసరాగా చూసుకొని అక్రమ వెంచర్లు తయారుచేసి డబ్బులను దండుకోవడం జరుగుతుందని ఆరోపించారు.అక్రమంగా వెలుస్తున్న వెంచర్లపై అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి వెంచర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు సర్వాన్ నాయక్, వీరన్న నాయక్, సుమన్ నాయక్, రమేష్ నాయక్, తరుణ్ నాయక్, వంశీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలోని రేలకుంట గ్రామంలో ఆరే కులస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. చత్రపతి శివాజీ జీవితం ఒక్క ఆరె కులానికే కాకుండా అన్ని కులాలకు, మతాలకు ఆదర్శవంతమైనదని అన్నారు. చత్రపతి శివాజీ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. కుల సంఘ భవన నిర్మాణానికి నా వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో వంద శాతం సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని, నందిగామ గ్రామం నుండి ముచింపుల వెళ్లే దారి తారు రోడ్డు ఏర్పాటు చేసే విధంగా చూస్తామని అన్నారు. వర్షాకాలంలో నందిగామ రేలకుంట గ్రామాల నుండి మండల కేంద్రానికి జిల్లా కేంద్రానికి వెళ్లలేక గ్రామ ప్రజలు ఇబ్బందులు పడకుండా బ్రిడ్జి నిర్మాణాలు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరే కులస్తులు, తెలంగాణ రైతు రుణవిమోచన కమిటీ చైర్మన్ నాగూర్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు ఉడుగుల ప్రవీణ్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ రావు, రేలకుంట సర్పంచ్ సిద్దూరు రత్నాకర్ రెడ్డి, ఎంపీటీసీ సుస్మిత, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని సీతారాంపురం గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఆరే క్షత్రియ కులస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుల పెద్దలు వరికల అంజయ్య, గరిడే భాస్కర్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలోగల అనాథ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు నరేందర్, కాంటారి రాజేందర్, ఓరికల రతన్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించాలి

నవతెలంగాణ-గార్ల




ప్రభుత్వ విద్యాసంస్థల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్ ప్రభుత్వాన్ని కోరారు.స్థానిక గిరి ప్రసాద్ భవన్‌లో ఆదివారం జరిగిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక మంది విద్యార్థులు చదువుతున్న సమయంలో కంటి చూపు సమస్యతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు ప్రభుత్వం చొరవ తీసుకుని కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలను పంపిణీ చేయాలని కోరారు. గతంలో పాఠశాలలో విద్యార్థులకు సాధారణ కంటి పరీక్షలు నిర్వహించే వారని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని కంటి వెలుగు శిబిరాలకు పాఠశాల, కళాశాల విద్యార్థులను అనుమతించి విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. పౌష్టిక ఆహారం లోపం వల్ల అధిక శాతం మంది పేద మధ్యతరగతి విద్యార్థులు ఈ సమస్య బారిన పడుతున్నారని ప్రైవేటుగా హాస్పిటల్‌కు వెళ్ళి పేద విద్యార్థులు కంటి వైద్యం చేయించుకునే స్తోమత లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల సంఖ్యలకు అనుగుణంగా ప్రతి విద్యాలయాల్లో కంటి పరీక్ష కేంద్రాలను నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగు వెంకటేష్, మండల అధ్యక్షుడు టి. ఉదయ్ కుమార్, పవన్ తదితరులు పాల్గొన్నారు.


దర్శనం కోసం వెళ్లి అనంత లోకాలకు...


నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని దౌలత్ నగర్ శివారు చెరువు కొమ్ము తండా గ్రామపంచాయతీకి చెందిన దరావత్ అనిల్ (21),ధరావత్ వెంకన్న(21) శనివారం రాత్రి మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా పాలకుర్తి సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంనకు వెళ్లారు.దర్శనం చేసుకుని రాత్రి తిరిగి వస్తున్న క్రమంలో తెల్లవారు జామున 4 గంటల ప్రాంతంలో పాలకుర్తి మండల కేంద్రం సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడం తో ఇద్దరు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఇద్దరు ఒకే తండాకు చెందిన వారు కావడంతో చెరువు కొమ్ము తండాలో తీవ్ర విషాదం నెలకొంది.







వధూవరులను ఆశీర్వదించిన మిత్రులు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండ గ్రామానికి చెందిన సూరినేని లక్ష్మణ్ రావు-స్వరూప దంపతుల కుమారుడు రాజగోపి-నాగ ప్రసన్నలను పర్వతగిరి మండల కేంద్రంలోని జేఆర్ఆర్ గార్డెన్‌లో 1987-88 బ్యాచ్‌కు చెందిన లక్ష్మణ్ రావు పదవ తరగతి మిత్రులు వివాహం,రిసెప్షన్ కు ఆదివారం హాజరై వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు తౌడోజు రమేష్, కోల కుమార స్వామి, బోనాల సాంబయ్య, కోల మల్లయ్య, పెండ్యాల హరి ప్రసాద్, కొమ్ము రాజేందర్, తోట కృష్ణ, శేష పవన్ కుమార్, చింతల శ్రీనివాస్, నరసింహ స్వామి, జనార్దన్, రవీందర్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని గణేష్ కుంట తండా గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి 30 వేల రూపాయల విరాళం ఆదివారం గ్రామస్తులకు అందించారు. ఈ సందర్భంగా బిల్లా మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో జీవించాలని తెలిపారు. గ్రామాలకు ముఖ్యమైనవి అక్షర జ్ఞానాన్ని నేర్పే బడి, ఆధ్యాత్మిక భావనను పెంచే గుడి అని వ్యాఖ్యానించారు. గణేష్ కుంట తండా గ్రామంలో ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం సంతోషకరమన్నారు. బిల్లా సుధీర్ రెడ్డిని సహాయాన్ని కోరగా తక్షణమే స్పందించి అధిక మొత్తంలో విరాళాన్ని ఇచ్చినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి

సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్

నవతెలంగాణ-బయ్యారం

బయ్యారంలోనే ప్రభుత్వ రంగ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని సేవాలాల్ సేన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విభజన చట్టంలో పొందుపరిచిన విధంగా స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, విభజన హామీ అమలు చేయకుండా ఆదాని పోస్కో కంపెనీని అడ్డుపెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ఇనుప ఖనిజం సరఫరా చేసేందుకు ఒప్పందం చేసుకుంటున్నారని, గుజరాత్ రాష్ట్రంలోని ముంద్రాలో ఆదాని పోస్కోస్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ముమ్మరంగా పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. బైలాడిలా నుంచి ముంద్రాకు 1800 కిలోమీటర్లు బయ్యారం నుంచి బైలాడిల్లాకు 180 కిలోమీటర్లు మాత్రమేనని, ఛత్తీస్‌గడ్ లోని బైలాడిల్లా గనుల నుంచి గుజరాత్‌లోని ముంద్రా పోర్ట్ సుమారు 1800 కిలోమీటర్ల దూరంలో ఉంటుందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బయ్యారం నుంచి బైలాడిల్లా 180 కిలోమీటర్లు దూరంలో ఉంటుందని, అంటే పక్కనే ఉన్న బయ్యారానికి ఖనిజం ఇవ్వమంటే తిరస్కరించిన ప్రధాని మోదీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం తన సొంత రాష్ట్రంలో ఎక్కడో ఉన్న ముంద్రాకు ఖనిజాన్ని తరలించేందుకు ప్రయత్నం చేయడం సరైన పద్ధతి కాదని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి బయ్యారంలో స్టీల్ ప్లాంట్ విషయంలో పునరాలోచించాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు బద్రు నాయక్, రాము నాయక్, కిషన్ నాయక్, బిక్షం నాయక్, మన్సూర్ నాయక్, రమేష్ నాయక్, సర్వణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపుకు సైనికుల్లా పనిచేయాలి

మాజీ జెడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్ బలోపేతానికి, అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేసే రోజులు దగ్గర పడ్డాయని, ప్రతీ కార్యకర్త సిద్ధంగా ఉండాలని ఆ పార్టీ మాజీ జెడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో నెల్లికుదురు టౌన్ కాంగ్రెస్ పార్టీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రతీ కార్యకర్త పార్టీ కోసం పనిచేయాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీ గతంలో అధికారంలో ఉన్నప్పుడు అన్ని రంగాలుగా అభివృద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు అడగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మంచాల వెంకన్న, ఓబీసీ మండల అధ్యక్షులు వరిపల్లి పూర్ణచందర్, కిసాన్ మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్, మాజీ ఎంపిటిసి నరేష్, వార్డు సభ్యులు రత్నపురం యాకయ్య, పులి శ్రీనివాస్, బత్తిని అనిత మల్లయ్య, హెచ్.అరుణ రవి, హేచ్చు రంగస్వామి, మైనార్టీ అధ్యక్షులు అస్గర్ అలీ, పులి వెంకన్న, పులి నరసయ్య, గడ్డం అరుణ్ కుమార్ ,మంచాల వెంకన్న, సట్ల యాకయ్య, హెచ్ మల్లేష్, నాయిని వెంకట్రాంరెడ్డి, చిలుకూరి వెంకటేశ్వర్లు, వెన్నం మోహన్ రెడ్డి, గొట్టిముక్కుల నరేందర్ రెడ్డి, వీరారెడ్డి, లక్ష్మయ్య, సలుగు బ్రహ్మయ్య పాల్గొన్నారు.

మృతి చెందిన కుటుంబానికి బియ్యం అందజేత



నవతెలంగాణ-నెల్లికుదురు

రతిరామ్ తండాకి చెందిన గుగులోతు సక్రు భార్య రామి రెండు నెలల క్రితం మృతి చెందగా వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించినట్లు బీజేపీ పార్టీ యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రత్తి రామ్ తండా ఎంపీటీసీ గుగులోతు మదన్ లాల్ తెలిపారు. ఆదివారం మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మృతి చెందిన కుటుంబాలకు ప్రతీ ఒక్కరు అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు బిజెపి మండల అధ్యక్షులు రాజ్ కుమార్, గ్రామ పెద్దలు గుగులోతు అశోక్, వెంకన్న, బాలాజీ, వార్డ్ మెంబర్ వెంకన్న, హరిచంద్ర, బాలాజీ, జాదు, గోవిందు, నాను తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు అమ్ముతున్న వారిపై చర్య తీసుకోవాలి

ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షులు యు.లింగన్న

నవతెలంగాణ-దంతాలపల్లి

యూరియా బస్తాలపై అధిక ధరలు వసూలుచేస్తున్న ఫెర్టిలైజర్స్, ఆగ్రోస్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏ.ఐ.కె.ఎమ్.ఎస్ తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు ఊడుగుల లింగన్న,డివిజన్ కోశాధికారి చిర్ర యాకయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దంతాలపల్లి, నరసింహులపేట చిన్నగూడూరు, మరిపెడ తదితర మండలాలలో ఎరువుల వ్యాపారులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని, యూరియా బస్తాల పై ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అదనంగా వసూలు చేస్తున్నారని 266 రూపాయలు ఉన్న యూరియా బస్తా 300 నుండి 350 రూపాయల వరకు విక్రయాల జరుపుతున్నారని, కృత్రిమ కొరతను సృష్టించి ఇతర పురుగు మందులు తీసుకుంటేనే, బస్తాలను ఇస్తామని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అలాంటి వ్యాపారుల లైసెన్సులను రద్దుచేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు రైతుల పక్షాన నిలవాల్సింది పోయి వ్యాపారులకు కొమ్ముకాస్తున్నారని, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కమలాకర్, షాజహాన్ సోమన్న తదితరులు పాల్గొన్నారు.



జాతరలో పారిశుద్ధ్యాన్ని పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-జనగామ డెస్క్

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగే శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి జాతరలో పారిశుద్ధ్య పనులను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సందర్శించి పరిశీలించారు. ఆదివారం పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి జాతర సందర్భంగా పరిశుభ్రతను పాటించని దుకాణదారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశుభ్రతను పాటించకుంటే జరిమానాలు విధించాలని అధికారులను ఆదేశించారు. పాలకుర్తి పట్టణాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉండేవిధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. జాతరకు వచ్చే భక్తులు రోడ్లపై చెత్త వేయరాదని సూచించారు. భక్తులతో కలిసి షాపులను పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి షాపుల ముందు చెత్త ఉండడంతో షాపు యజమానులకు జరిమానాలు విధించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శివ పార్వతి కళ్యాణంతో పాటు జాతర నిర్వహణకు సహకరించిన ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు మంత్రి ఎర్రబెల్లి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా హరిహరుల రథోత్సవం



నవతెలంగాణ-జనగామ డెస్క్

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణం నుండి ఆదివారం అంగరంగ వైభవంగా హరిహరుల రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ అధికారులు రథాన్ని విద్యుత్ దీపాలు,రంగు రంగుల పూలతో అలంకరించారు. శివపార్వతి, లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ విగ్రహాలను రథంపై ఏర్పాటు చేశారు. ఆలయ పాలక మండలి చైర్మన్ వెనకదాసుల రామచంద్రయ్య శర్మ, కార్యనిర్వహణ అధికారి నండూరి రజిని కుమారిల ఆధ్వర్యంలో నిర్వహించిన రథోత్సవ కార్యక్రమాన్ని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, వర్ధన్నపేట ఏసిపి సుందరగిరి శ్రీనివాసరావు, సర్పంచు వీరమనేని యాకాంతరావులు ప్రారంభించారు. రథోత్సవ కార్యక్రమంలో భాగంగా డబ్బు వాయిద్యాలు కోలాట బందాల విన్యాసాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. సాయంత్రం ఏడు గంటలకు ప్రారంభమైన రథోత్సవ కార్యక్రమాన్ని వాహన సేవకులు పాలకుర్తి ఆలయం నుండి గ్రామపంచాయతీ, హనుమాన్ గుడి, జ్యోతిరావుపూలే చౌరస్తా, రాజీవ్ చౌరస్తా, మసీదు, ప్రాంతం నుండి ఆలయ వరకు రథోత్సవం శోభాయాత్ర సాగింది. భక్తులు అడుగడుగునా రదోత్సవానికి మంగళహారతులతో స్వాగతం పలికారు. బ్రహ్మోత్సవాల రథోత్సవ కార్యక్రమం సందర్భంగా గ్రామీణ ప్రాంతాల నుండి భక్తులుఎడ్లబండ్లు, ట్రాక్టర్లు ఆటోలను ఆలయం చుట్టూ తిప్పారు. ఈకార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస రావు, తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్, సిఐ దేవనపల్లి విశ్వేశ్వర్, ఎస్సై తాళ్ల శ్రీకాంత్, ఆలయ పాలకమండలి సభ్యులు చిక్కుడు రాములు, బజ్జూరి వేణుగోపాల్, ధరావత్ యాకూబ్ నాయక్ అర్చకులు దేవగిరి రామన్న, డివిఆర్ శర్మ పాల్గొన్నారు.



శివాలయంలో బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లేడ గ్రామంలో శివాలయం మొదటి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం పూర్ణాహుతి హోమం కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు సౌజన్య దంపతులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంపెల్లి శోభ, ఉప సర్పంచ్ సోమయ్య, సొసైటీ డైరెక్టర్ తాళ్ళపెల్లి సంపత్,గ్రామ పెద్దలు సంపెల్లి దేవేందర్ రావు, వెంకటేశ్వరరావు, దొమ్మటి కొమురయ్య గౌడ్, బాల్లే చేరాలు, దాసరి శ్రీను, చిట్టీల శ్రీను, దాసరి రమేష్, విజయ్, ముద్రకోల రాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కొడవటూర్ గ్రామంలో ఆదివారం చత్రపతి శివాజీ 393వ జయంతి వేడుకలను నీల శైలజ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి చిత్రపటానికి పూలమాల వేసి అర్పించారు. గ్రామంలో ఊరేగింపుగా. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. శివాజీని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.



దేవుడి సాక్షిగా దోపీడీ

- మెట్టురామలింగేశ్వరాలయంలో అధిక ధరల దోపీడీ
- టెండర్‌లో చెప్పిన రుసుము కంటే రెట్టింపు వసూలు
- ప్రతీ సంవత్సరం సిండికేట్‌గా ఏర్పడి వాహనాల పార్కింగ్ తీసుకుంటున్న కొందరు వ్యక్తులు
- ముందు రోజు దేవాదాయ శాఖ డీసీ స్వయంగా వచ్చి హెచ్చరించినా ఆగని అధిక ధరలు
- 25 రూపాయలకు అమ్మవలసిన కొబ్బరికాయ 40 రూపాయలు

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం మడికొండ నందు గల మెట్టుగుట్టపై దక్షిణ కాశిగా విరాజిల్లుతున్న శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బ్రహ్మోత్సవాలలో భాగంగా శివయ్య దర్శనానికి వచ్చే భక్తులను అధిక ధరలు, పార్కింగ్ ఫీజు పేరుతో టెండర్ దారులు దోపిడి చేస్తున్నారు. ఆలయం దేవాదాయ శాఖ పరిధిలో ఉండగా దేవాదాయశాఖ టెండర్లు వేసి పార్కింగ్, కొబ్బరికాయలు అమ్ముకొనుటకు, లడ్డు పులిహోర అమ్ముకోవడానికి ప్రత్యేక ధరలను సూచించడం జరిగింది. కొబ్బరికాయకు 25రూపాయలు మాత్రమే అమ్ముకోవాలని స్వయంగా ఎండోమెంట్ డీసీ వచ్చి చెప్పినప్పటికీ పండగ రోజున ఒక కొబ్బరికాయ ధర 40రూపాయలు పలికింది. వాహనాల పార్కింగ్ కోసం టూవిల్లర్ 20రూపాయలు, ఫోర్ విల్లర్ 50రూపాయలు మాత్రమే వసూలు చేసుకోవాలని దేవాదాయ శాఖ ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ టెండర్ దారుడు లీజుకి విరుద్ధంగా టూవీలర్‌కు 40రూపాయలు, ఫోర్ వీలర్‌కు100రూపాయల చొప్పున భక్తుల వద్ద నుండి ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. ఉదయం నుండి ఆలయానికి వచ్చే ప్రముఖుల మెప్పు పొందేందుకు వారి సేవలో తరిస్తున్న దేవాదాయ శాఖ ఉద్యోగులు సామాన్య భక్తులు ఎదుర్కొంటున్న పార్కింగ్ దోపిడిని మాత్రం పట్టించుకోవడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా అధిక పార్కింగ్ ఫీజుతో రిసిప్ట్ బుక్ ప్రింట్‌తీసి మరీ వాహనదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నప్పటికీ దేవాదాయ శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు. శివరాత్రికి ముందురోజు రాత్రి దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ రావు స్వయంగా వచ్చి టెండర్ ధరల కంటే ఎక్కువ వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవంటూ హెచ్చరించినప్పటికీ పండగ రోజున భక్తుల జేబులకు చిల్లులు పడడం మాత్రం ఆగలేదు. మెట్టుగుట్టపై పనిచేసే ఒక దేవాదాయ శాఖ ఉద్యోగి ప్రోత్సాహంతోనే అధిక ధరల దందా నడుస్తున్నట్లు సమాచారం.అయితే ప్రతీ సంవత్సరం కొందరు వ్యక్తులు సిండికేట్ గా ఏర్పడి పార్కింగ్ టెండర్ తీసుకోవడం, శివరాత్రి రోజున ఇష్టారీతిన పార్కింగ్ ఫీజు వసూలు చేయడం, ఇదేమని ప్రశ్నించిన వారిపై దురుసుగా ప్రవర్తించిన ఘటనలు కూడా గతంలో చోటు చేసుకున్నాయి. అయినప్పటికీ దేవాదాయ శాఖ అధికారులు వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. పార్కింగ్ స్థలానికి కేటాయించకుండా దేవాలయ ప్రాంగణం నుండి ప్రధాన రహదారి వరకు ప్రతి గల్లీలో పార్కింగ్ పేరుతో డబ్బులు వసూలు చేశారు. తమ సొంత ఇండ్ల ముందు పార్కింగ్ చేసుకోవడానికి కూడా వీలు లేకుండా ఇంటి యజమానులపై వాగ్వాదాలకు దిగారు. ప్రతి ఏటా పార్కింగ్ పేరుతో దోపిడీ జరుగుతున్నప్పటికీ ఈ సంవత్సరం మరింత ఎక్కువైంది. భక్తులు దేవాలయానికి వచ్చిన వెంబటే దర్శనం అనంతరం ప్రసాదాన్ని తీసుకుంటారు. కానీ అట్టి ప్రసాదంలో కూడా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా లడ్డు సూచించిన బరువు కంటే తక్కువగా, పులిహోర ప్రసాదంలా తినలేని విధంగా తయారుచేసి భక్తులకు కేటాయించిన ధరల కంటే ఎక్కువగా అమ్మారు. దైవ దర్శనానికి వచ్చే భక్తుల చిల్లు పడినట్లు అయింది.







మతసామరస్యాన్ని చాటుదాం

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్

నవతెలంగాణ-ములుగు

ఆధ్యాత్మిక భావంతో ప్రతి ఒక్కరు ఆత్మ చింతనను అలవర్చుకుని మత సామరస్యాన్ని చాటాలని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం రాత్రి ములుగు జిల్లా కేంద్రంలోని గ్రామ పంచాయితీ వద్ద ఆనంద్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా శివరాత్రి జాగరణ కార్యక్రమంలో తస్లీమా పాల్గొని మాట్లాడారు.అంతకుముందు కళాకారులు పాటలు, నృత్యం, మిమ్మిక్రి, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అకట్టుకున్నాయి. భారత దేశం విభిన్న సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబమని, మతాలు వేరైనా భావాలు ఒక్కటేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సకినాల భావని, ఆనంద్ ఆర్ట్స్ డైరెక్టర్ ఆనంద్,ప్రజా సంఘాల జెఏసి నాయకుడు, ముంజాల భిక్షపతి, చింతనిప్పుల భిక్షపతి, మహేష్, ఆనంద్ ఆర్ట్స్ సభ్యులు యశ్వంత్, నాగరాజ్, పున్నం, శ్రావణ్ పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాను విజయవంతం చేయండి

నవతెలంగాణ-మల్హర్‌రావు

నేడు(సోమవారం) మంథనిలోని ఎస్ఎల్‌బీ గార్డెన్స్‌లో ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ సమక్షంలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. మంథని పరిసర ప్రాంతాలకు సంబంధించిన నిరుద్యోగ యువతలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పుట్ట మధుకర్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారన్నారు. మంథని, మంచిర్యాల, కరీంనగర్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్ ప్రాంతాలకు చెందిన 40 బహుళ కంపెనీల చే నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. నిరుద్యోగ యువత అర్హత ఏడవ తరగతి నుండి పీజీ వరకు చదువుకొని ఉండాలన్నారు. జీతం రూ.10,000 నుండి రూ.లక్ష వరకు ఉంటుందన్నారు.జాబ్‌మేళాకు వచ్చే నిరుద్యోగులు సబంధిత సర్టిఫికెట్స్, ఆధార్ కార్డ్ జిరాక్సులతో ఉదయం 10 గంటలకు ఎస్ఎల్‌బి గార్డెన్స్‌కు చేరుకోవాలని సూచించారు.

సేవాలాల్ మహారాజ్ వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-భూపాలపల్లి డెస్క్

సేవాలాల్ మహారాజ్ 284వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీర శ్రీకాంత్ నాయక్ ఆధ్వర్యంలో సేవాలల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంథని నియోజకర్గ ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొని సేవలాల్ మహారాజ్ సేవలను కొనియాడారు. వారి ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎంపిపీ పంతకాని సమ్మయ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీలు రవిందర్ రావు, కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షులు ఎంపీటీసీ మహేశ్వరి రమేష్, కొత్తపెల్లి, ఒడిపలవంచ సర్పంచులు అజ్మీర రఘురాంనాయక్, కోడి రవి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు మల్లయ్య డీసీసీ ఉపాధ్యక్షుడు సమ్మిరెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అజ్మీరా కిషన్ నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకర్గ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్, మండల కార్యదర్శి అశోక్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వేలేరులో శోభాయాత్ర...

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని కుమ్మరిగూడెం నుండి ఆదివారం చత్రపతి శివాజీ 393 వ జయంతి సందర్భంగా యూత్ సభ్యులు శోభా యాత్ర చేపట్టారు. రాయిగూడెం, క్యాతంపల్లి, మల్లికుదుర్ల, షోడశపల్లి మీదుగా వేలేరు వరకు ర్యాలీ చేపట్టారు. చత్రపతి శివాజీ జీవితం ప్రతి ఒక్కరికి మార్గనిర్దేశకమని, ఆచరణీయమని వక్తలు అన్నారు. ర్యాలీలో మారుపాక కోటి, మారుపాక నవీన్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిట్ వరంగల్‌లో...

నవతెలంగాణ-కాజీపేట

వరంగల్ నిట్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని విద్యార్థి సంక్షేమ డీన్ పులి రవికుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సాహసోపేతమైన లక్షణాలతో మాతభూమికి సేవ చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ ప్రతీ ఒక్కరికి ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో మహాశివరాత్రి సందర్భంగా శనివారం రాత్రి ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ప్రత్యేక పూజలు చేశారు. కళ్యాణ ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరానికి గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు రూ.100 కోట్లు మంజూరు చేసి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. కాళేశ్వరం ఆలయానికి ఇప్పటివరకు ఒక్క రూపాయి కేటాయించలేదని అన్నారు.ఈ దేవస్థానాన్ని గుర్తించి ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేయాలన్నారు.కొండగట్టు దేవాలయంఏ విధంగానైతే అభివృద్ధి చేయాలని మాస్టర్ ప్లాన్ నిర్వహిస్తున్నారో అదేవిధంగా కాళేశ్వరం, వేములవాడ, ధర్మపురి దేవాలయాలను నిర్మించాలని కోరారు. ఇందుకు తగినన్ని నిధులు కేటాయించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ పథకం కింద కాళేశ్వరం దేవస్థానాన్ని గుర్తించి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

కాంగ్రెస్‌లో చేరికలు...

పలిమెల మండలంలోని దమ్మూరు గ్రామపంచాయతీ బుర్గుగూడెంకు చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకులు 20 మంది కాళేశ్వరంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పలిమెల ఎంపీపీ బుచ్చక్క, రాం మోహన్, పలిమెల మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా దేవీ కళ్యాణం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాలేశ్వరం దేవాలయంలో ముక్తేశ్వర శుభానంద్ దేవి కళ్యాణం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఎస్ మహేష్, ప్రజాప్రతినిధులు అధికారులు, దేవస్థానం సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.